TE TL/26/A2635

# DD9 వార్త

వాస్తవాలు పలుకు

తెలుగు దినపత్రిక



## నశాముక్త భారత్.. మన అందరి బాధ్యత

- యువత డ్రగ్స్‌కు స్వస్తి చెప్పి.. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

7




హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:104 | 26-08-2026 బుధవారం | పేజీలు: 08 | వెల 3/-

# సురేఖ, చిన్నారెడ్డి ఔట్?

- ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం
- నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు
- పీసీసీ చీఫ్ కు నివేదిక అందించిన మల్లు రవి
- కాంగ్రెస్ లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- పార్టీ లైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి
- కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు

**హైదరాబాద్, ఆగస్ట్ 25:**

కాంగ్రెస్ లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిక్షణ ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొల గించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండ బోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్కు అందించి. ఎమ్మెల్యే క్వార్టర్స్లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ చైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివే

మిగతా 2వ పేజీలో..





# రెండు దశాబ్దాల నిరీక్షణకు తెరదించాలి

- దేవాదులకు అడ్డంకులన్నీ తొలగించాలని సీఎం రేవంత్ ఆదేశం
- భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి నిధుల కొరత రానివ్వం
- గోదావరి జలాలను గరిష్ఠంగా ఎత్తిపోసి 6 లక్షల ఎకరాలకు సాగునీరు





**హైదరాబాద్, ఆగస్టు 25:**

దాదాపు రెండు దశాబ్దాలుగా పూర్తిస్థాయిలో ఫలాలు అందించలేకపోతున్న దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని వచ్చే ఏడాదిలోగా పూర్తి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దేవాదుల ప్రాజెక్టును ఫాస్ట్‌ట్రాక్‌పై పెట్టి, దాని పూర్తికి అడ్డుగా నిలిచిన ప్రతి సమస్యను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టుపై మంగళవారం నిర్వహించిన విస్తృతస్థాయి సమీక్ష అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. గోదావరి జలాలను ఎత్తిపోసి తెలంగాణలోని విశాలమైన ప్రాంతానికి సాగునీటి భరోసా కల్పించాలన్న మహత్తర లక్ష్యంతో రూపుదిద్దుకున్న దేవాదుల రాష్ట్ర సాగునీటి చరిత్రలో అత్యంత కీలకమైన ప్రాజెక్టుల్లో ఒకటని పేర్కొన్నారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం చేపట్టిన ఇంతటి ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ అసంపూర్తిగా ఉండడం ఎత్తిపోసి, దాదాపు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో

మిగతా 2వ పేజీలో..

## యూఎస్ పర్యటనపై రేవంత్ వివరణ ఇవ్వాలి

- అమెరికా పర్యటన ఎందుకో వివరంగా చెప్పాలి
- మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి
- నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగ శాఖ నిర్ణయాలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25 :**

అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు

మిగతా 2వ పేజీలో..

## ముస్లింలకు సీఎం 'మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు

2



## శరవేగంగా మూసీ భూసేకరణ

2

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

## టిమ్స్‌లోనూ నిమ్స్ టారిఫ్‌ల అమలు

- ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం



**హైదరాబాద్, ఆగస్టు 25 :**

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్‌లో డాక్టర్లు, సిబ్బంది నియామకాల కోసం నిమ్స్ సర్వీస్ రూల్స్‌ను అనుసరించడంతోపాటు, నిమ్స్‌లో అమలులో ఉన్న టారిఫ్‌లను టిమ్స్‌లో కూడా అమలు చేయడానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. నిమ్స్ టారిఫ్‌ల అమలు ద్వారా హాస్పిటల్ ప్రారంభ దశ నుంచే ఒక సమగ్రమైన టారిఫ్ విధానం అందుబాటులోకి రావడంతోపాటు, రాష్ట్రంలోని రెండు ప్రముఖ వైద్య సంస్థల మధ్య చార్జీల విధానంలో ఏకరూపత, మెరుగైన ఆర్థిక ప్రణాళికకు అవకాశం కలుగుతుందని ఈసీ అభిప్రాయపడింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన మంగళవారం జరిగింది.



## సర్కార్‌పై పోరాటం ఆగదు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- ముగిసిన మహా నిరాహార దీక్ష
- వైద్యుల హెచ్చరికలు, ముఖ్య నాయకుల ఒత్తిడితో దీక్ష విరమణ

2

## నగరంలో నకిలీ వైద్యుల దందా

- 11మందిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్

**హైదరాబాద్, ఆగస్టు 25:**

హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ



మిగతా 2వ పేజీలో..



2

## ఇందిరమ్మ టవర్స్ కు వడివడిగా అడుగులు

- 15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి
- 27 నుంచి 30 వరకు లక్కీ డ్రా
- మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం
- సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

## వన మహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- మిగిలిన లక్ష్యాన్ని వర్షాల సమయంలో పూర్తిచేయాలి
- ఉపాధి హామీ కూలీల" రోజుకు కనీసం 60మందికి పని కల్పించాలి
- మహిళా సంఘాలు కుట్టే యూనిఫామ్‌లలో నాణ్యతకు ప్రాధాన్యత

2





## రైతులను చైతన్యపరచాలి

2

## శరవేగంగా మూసీ భూసేకరణ

**హైదరాబాద్, ఆగస్టు 25:**
మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్ పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎస్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్లను పిల వాలని తెలిపారు. ప్రాజెక్టకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని అదే శించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఎర్తో బోధి. పెవిలియన్లో జరిగిన ఈ సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి.నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ముస్లింలకు సీఎం 'మిలాద్ ఉన్ నబీ' శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 25 :**
'మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకునే ఈ పవిత్ర దినం ముస్లింలకు ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రవక్త మహ్మద్ బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, కరుణ, మానవత్వం, ధర్మబద్ధమైన జీవన విధానం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన సందేశాలు ప్రపంచ శాంతి, సామరస్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా పాలనలో తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. మిలాద్ ఉన్ నబీ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## నగరంలో నకిలీ వైద్యుల దందా

**మొదటిపేజీ తరువాయి**
సృష్టించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను అడ్డు పెట్టుకుని, వీరు నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకంగా క్లినిక్లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వీరు నగరంలో ఎక్కడెక్కడ క్లినిక్లు నిర్వహిస్తున్నారు? ఏయేవిశ్వవిద్యాలయాల నుంచి నకిలీ సర్టిఫికెట్లు పొందుపరిచారు? రోగులకు ఎలాంటి వైద్యం, మందులు అందిస్తున్నారు? అనే కీలక అంశాలపై పోలీసులు ప్రస్తుతం లోతుగా విచారణ జరుపుతున్నారు. అర్హత లేని నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నకిలీ ధ్రువపత్రాలతో వీరంతా వైద్యులుగా చలామణి అవుతున్నారు. ఇలా 11 మందిని టాస్క్ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి

## వన మహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

**మొదటిపేజీ తరువాయి**
అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఇతర శాఖల పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాలు ఇటీవల ప్రారంభమైనప్పటికీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో ముందుగానే ప్రారంభించి ఇప్పటికే 86 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 5.32 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. ఇది గణనీయమైన పురోగతి అని పేర్కొంటూ మిగిలిన లక్ష్యాన్ని కూడా వర్షాలు అనుకూలంగా ఉన్న ప్రస్తుత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎండాకాలంలోనే ఉపాధి హామీ కూలీల సహకారంతో మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేశామని, ఎల్నినో పరిస్థితులు ఉన్నప్పటికీ తొలి వర్షాలు పడగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఇప్పుడు 86 శాతం లక్ష్యం పూర్తయిన నేపథ్యంలో నాటిన మొక్కలు ఏ మేరకు ఎదుగుతున్నాయి, వాటి మనుగడ ఎలా ఉంది అన్నదానిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. వాగులు, వంకలు, రహదారులకు ఇరువైపులా, చెరువుల పరిసరాలు, శ్మశానవాటికలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు తదితర ప్రాంతాలను వినియోగించుకుని మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.

## ఇందిరమ్మ టవర్స్ కు వడివడిగా అడుగులు

**మొదటిపేజీ తరువాయి**
శ్రీనివాసరెడ్డి తెలిపారు. హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్దిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్లు ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి తెలిపారు. ఈనెల 28, 29, 30, 31తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని, ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ.10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి**
దేవాదుల పథకం రూపుదిద్దుకుందని మంత్రి తెలిపారు. హనుమకొండ, వరంగల్, కరీంనగర్, జనగామ, యాదాద్రి-భువనగిరి, దురదృష్టకరమన్నారు. ఇకపై జాప్యానికి తావులేకుండా, ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. సుమారు 38 టీఎంసీల గోదావరి జలాలను సూర్యాపేట, సిద్ధిపేట, మేడ్చల్మల్కాజిగిరి, ములుగు, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాలకు ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు విస్తరించనున్నాయని వివరించారు.

**అడ్డంకి ఎక్కడుంటే పరిష్కారం అక్కడే**
దేవాదుల ప్రాజెక్టును కేవలం సమీక్షించడానికే పరిమితం కాకుండా ప్రతి కాంపోనెంట్ను విడివిడిగా పరిశీలించి ఏ పని ఎక్కడ నిలిచిపోయింది.. దానికి కారణమేంటి.. పరిష్కారానికి ఏం చేయాలి అనే అంశాలపై లోతుగా చర్చించినట్లు ఉత్తమ్కుమార్రెడ్డి తెలిపారు. ప్రధానంగా భూసేకరణ, పునరావాసం-పునరావాస ప్యాకేజీ, అటవీ అనుమతులు, ఇతర పరిపాలనా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయి, అవార్డులు ఖరారైన చోట నిధుల విడుదలలో ఒక్కరోజు కూడా జాప్యం ఉండకూడదన్నది ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల్లో భూసేకరణ తదితర అడ్డంకులను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రూ.6,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి హామీ ఇచ్చారని, అందులో ఇప్పటికే సుమారు రూ.2,500 కోట్లు విడుదలయ్యాయని మంత్రి వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టుకు కూడా ఇటీవల భూసేకరణ కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అవసరమైన ప్రక్రియలు పూర్తయిన వెంటనే మిగిలిన నిధులను సైతం సమకూరుస్తామని భరోసా ఇచ్చారు.

**నిధులు విడుదలైతే సరిపోదు..**
**రైతు చేతికి చేరాలి**
భూసేకరణ కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయడమే అంతిమ లక్ష్యం కాదని, భూములు కోల్పోయిన రైతులు, నిర్వాసితుల చేతికి పరిహారం సకాలంలో చేరినప్పుడే ప్రభుత్వ సంకల్పం సార్థకమవుతుందని ఉత్తమ్కుమార్రెడ్డి స్పష్టం చేశారు. ఇదే అంశంపై మంగళవారం జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలిపారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖలు, జిల్లా కలెక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, ఇతర సమస్యల కారణంగా ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించినట్లు చెప్పారు.

## యూఎస్ పర్యటనపై రేవంత్ వివరణ ఇవ్వాలి

**మొదటిపేజీ తరువాయి**
చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

**సింగరేణి అభివృద్ధికి చొరవ**
గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం తాను అనేక చర్యలు తీసుకుంటున్నానని, సంస్థ దుబారా ఖర్చులు తగ్గించడం, ఉత్పత్తి పెంచడంతోపాటు బొగ్గు గనులను కేటాయించే విషయంలో చొరవ తీసుకుంటున్నానని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి తెలిపారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి యాదాద్రిలోని పవర్ ప్లాంట్కు బొగ్గు సరఫరా అయ్యేలా ఒప్పందం జరిగిందన్నారు. తాడిచర్ల2 కోల్ బ్లాక్ కూడా సింగరేణికి ఇచ్చేలా చొరవ చూపానని చెప్పారు. పీకేఓసీ 2ఓపెన్ కాస్ట్ డిప్సైడ్ బ్లాక్ కూడా సింగరేణికి వచ్చేలా అనేక మందితో మాట్లాడి చర్యలు తీసుకున్నాను. మరో బ్లాక్ కూడా సింగరేణికి వచ్చేలా ప్రయత్నిస్తున్నాం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కోయగూడెం బ్లాక్3 విషయంలోనూ సానుకూలత నెలకొందని అన్నారు. వేలంలో ఈ బొగ్గు గని దక్కించుకున్న ప్రైవేటు కంపెనీ సకాలంలో బొగ్గు ఉత్పత్తి చేయకపోవడంతో ఆ కంపెనీని రద్దు చేసి మళ్లీ వేలానికి తీసుకొచ్చామని, ఇప్పుడు ఈ బ్లాక్ కూడా కూడా సింగరేణికి వచ్చేలా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. గతంలో ఈ గనిని రెండుసార్లు వేలం వేస్తే అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సింగరేణిని వేలంలో పాల్గొనకుండా చేయడంతో ప్రైవేటు కంపెనీకి వచ్చేలా చేశారని ఆరోపించారు. అయితే సకాలంలో ఉత్పత్తి ప్రారంభించకపోవడంతో ఆ కంపెనీ నుంచి ఆ బ్లాక్ను తిరిగి తీసుకున్నామని, ఈ కోయగూడెం బ్లాక్3 ద్వారా 120 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక్కడ గ్రేడ్13 బొగ్గు ఇక్కడ అందుబాటులో ఉందన్నారు.

## సర్కార్పై పోరాటం ఆగదు

**హైదరాబాద్, ఆగస్టు 25 :**
ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు చేపట్టిన మహా నిరాహార దీక్ష ముగిసింది. . ధర్నా చౌక్ వద్ద పోలీసులు అనుమతి నిరాకరించడం తో రామచందర్ రావు పార్టీ కార్యాలయ ప్రాంగణంలో నిరాహార దీక్షను ప్రారంభించారు. . యువమోర్చా(బీజేవైఎం) సేకరించిన ఐదు లక్షలమంది విద్యార్థుల సంతకాల పత్రాలను ఈ సందర్భంగా సమర్పించి కాంగ్రెస్ సర్కార్కు హెచ్చరిక చేసింది. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర పదాధికారులు, వివిధ జిల్లాల అధ్యక్షులు దీక్షా శిబిరానికి తరలివచ్చి మద్దతు పలికారు. వీరితోపాటు డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షుడు, వివిధ విద్యాసంస్థల అధినేతలు, కాలేజీ యాజమాన్యాలు, అధ్యాపకులు, లెక్చరర్లు, ఉద్యోగులు, న్యాయవాదులు, డాక్టర్లు, కార్మిక సంఘాల నేతలు, ఎక్స్సర్వీస్మెన్ సంఘాల ప్రతినిధులు తరలివచ్చి ఫీజు బకాయిల సాధనలో బీజేపీకి అండగా ఉంటామని తెలిపారు . ఈ సందర్భంగా దీక్షా ప్రాంగణంలో బీజేపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల గోడు పట్టదు కానీ.. హార్వర్డ్, ఆక్స్ఫర్డ్ అంటూ విదేశాల్లో విహరించడానికి సమయం దొరుకుతుందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో తిరుగుతూ 'ఛాత్రోం కీ గూంజ' అని విద్యార్థుల కోసం పోరాడుతున్నట్లు నాటకాలు ఆడే రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పాలిత తెలంగాణలో విద్యార్థుల రోదన ఎందుకు వినపడటం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే రూ.15వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకపోతే విద్యార్థులతో కలిసి సచివాలయాన్ని ముట్టడించి కాంగ్రెస్ను గద్దె దించుతామని నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

**వైద్యుల హెచ్చరిక**
దీక్ష రామచందర్ రావు రక్తపోటు పడిపోవడం, షుగర్ లెవెల్స్ తగ్గడంతో ఆరోగ్యం క్షీణించింది. వైద్య బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి దీక్షను కొనసాగిస్తే ఆయన ఆరోగ్యానికి ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధుల బలవంతపు విజ్ఞప్తి మేరకు, వైద్యుల సలహాను పాటించి రామచందర్ రావు దీక్షను విరమించారు. ఎంపీ ఈటల రాజేందర్, అనంతరం రామచందర్రావు మాట్లాడుతూ నిరాహార దీక్ష ముగిసినా విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ పోరాటం ఆగదన్నారు.

## సురేఖ, చిన్నారెడ్డి ఔట్?

**మొదటిపేజీ తరువాయి**
సురేఖ. చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడి నట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు, శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు..
అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్ఠానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి డియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయట పెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం.

## రైతులను చైతన్యపరచాలి

- **దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించాలి**
- **ఎల్ నినో, నీట్-పీజీ ఎంట్రెన్స్, పర్యాటకం అభివృద్ధిపై కలెక్టర్లతో సీఎస్ వీసీ**

**హైదరాబాద్, ఆగస్టు 25 :**
రాష్ట్రంలో నెలకొన్న సీజనల్ పరిస్థితులు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయ సాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైనచోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. అంచనా వేస్తున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల(కాంటింజెన్సీ క్రాప్) ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులను సీఎస్ ఆదేశించారు.

**నీట్- పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లపై..**
ఈ నెల 30న జరగనున్న నీట్ పీజీ ప్రవేశ పరీక్ష సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లాల్లో చేపడుతున్న ఏర్పాట్లను సీఎస్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, తాగునీరు, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. హైదరాబాద్, మేడ్చల్మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 30 సెంటర్లలో ఈ పరీక్ష జరగనున్నందున కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరా, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

**పర్యాటక అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు**
తెలంగాణ టూరిజం2047 పాలసీలో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. ప్రతి జిల్లాలో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పరిశుభ్రత, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లాల ప్రత్యేకతలు, చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి 27 స్పెషల్ టూరిజం ప్రదేశాలు (ఎస్టిఏ)లను గుర్తించిందని, ఆ ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసి టూరిజం సెక్టార్ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని సీఎస్ అన్నారు. తెలంగాణ బ్రాండ్ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేందుకు ఈ టూరిజం20247 ప్రణాళికలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్పిరిచ్చువల్, హెరిటేజ్, ఎకో టూరిజం, క్రాఫ్ట్స్ టూరిజం విస్తరణకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో స్పెషల్ సీఎస్(వైఏటీసీ) వాణిప్రసాద్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పోలీస్ శాఖ డీజీ మహేశ్ భగవత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నారాయణరావుపేటలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

### హాజరైన ఫారెస్ట్ అధికారులు



**ఆగస్టు 25 డిడి9 వార్త దుమ్ముగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో గల నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో మంగళవారం నాడు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అనీ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి భవిష్యత్తు తరాలకు పచ్చని ప్రకృతిని అందించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజా శ్రీనివాస్ ఉపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు మల్లం వెంకటేశ్వర్లు సరియం వీరయ్య మరియు ఫారెస్ట్ శాఖ అధికారులు డిఆర్ఓ అరుణ ఎఫ్బి ఓ రామకృష్ణ రాజేష్ ఆశ్రమపాఠశాల విద్యార్థులు గ్రామస్తులు పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులకు రక్షాబంధన్ స్ఫూర్తి

### నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనిద్దరం దేశానికి రక్ష



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 25 (డీడీ9 వార్త):**

భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో కాలనీలోని విద్యాసంస్థల్లో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక కృష్ణవేణి పాఠశాలలో బీజేవైఎం మండల అధ్యక్షుడు ఐలవేని అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ రక్షాబంధన్ పండుగను నిర్వహించుకోవాలని విద్యార్థులకు సూచించారు. 'నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష.. మనిద్దరం దేశానికి రక్ష' అనే నినాదంతో విద్యార్థులు రక్షాబంధన్ ధరించాలని పిలుపునిచ్చారు. రక్షాబంధన్ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో సోదరభావం, దేశభక్తి, భారతీయ సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల కుమార్‌గౌడ్, లింగం నాయక్, జంజర్ల శ్రీనివాస్, అఖిల్‌గౌడ్, శివ, బన్నీ, విక్కీ, కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ దేవేందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**ఆగస్టు 25 డిడి 9 వార్త దుమ్ముగూడెం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లో గల చిన్నబండిరేవు గ్రామంలో విషాద సంఘటన జరిగింది. చిన్న బండిరేవు పంచాయతీ పరిధిలో గల సంకర కాలనీకి చెందిన కాటిబోయిన అనిల్ తాళిపేరు కాలువలో చేపలు పట్టేందుకు సోమవారం ఉదయం వెళ్లి చేపలవేట చేస్తుండగా ప్రమాదవశాత్తు ఫిట్స్ రావడంతో కాలువలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక పాప ఉన్నట్లు తెలుస్తోంది.

## విద్యార్థులపై కాల్పులను ఖండిస్తూ యువజన కాంగ్రెస్ నిరసన

**జనగామ,ఆగస్టు 25(డిడి 9వార్త )బ్యూరో**




ఢిల్లీలో పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరపడాన్ని నిరసిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు బోనాసి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మోదీ–షా చిత్రపటాలను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి అలువాల కార్తీక్, నియోజకవర్గాల నాయకులు, మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- **మాట నిలబెట్టుకోవాలి.. ఇచ్చిన హామీ మేరకు మిగతా రోడ్లను కూడా పూర్తి చేయాలి: కాలనీ అధ్యక్షుడు**

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 25 (డీడీ9 వార్త):**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 49వ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో 110 మీటర్ల పొడవైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పద్మావతి కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగండ్ల రవికుమార్ కూడా కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు మేయర్ మహంకాళి స్వామి స్పందించి అధికారులను ఆదేశించడంతో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని కార్పొరేటర్ సంతోష్‌రావు తెలిపారు. ఎమ్మెల్యే, మేయర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగండ్ల రవికుమార్ మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో కాలనీవాసులకు ఇచ్చిన మాటను కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు నిలబెట్టుకోవాలని, ఇప్పటికే 110 మీటర్ల సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా కాలనీవాసులు రోడ్ల కోసం ఎదురుచూస్తున్నారని, ఇచ్చిన హామీ మేరకు మిగిలిన అంతర్గత రహదారుల నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసి మాట నిలబెట్టుకోవాలని కోరారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ సాగి సంతోష్‌రావులకు కాలనీవాసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు సహకరించడం సంతోషకరమన్నారు.

**మిగతా రోడ్లను కూడా పూర్తి చేస్తాం కార్పొరేటర్**

పద్మావతి కాలనీలో మిగిలిన అంతర్గత రహదారుల సమస్యను ఎమ్మెల్యే, మేయర్ దృష్టికి తీసుకెళ్లామని కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు తెలిపారు. త్వరలోనే మిగతా రోడ్డు పనులను కూడా ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 49వ డివిజన్‌లోని అన్ని రహదారులను దశల వారీగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంతోష్‌రావును కాలనీ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు ప్రతాప్‌రావు, ఎల్ఐసీ శెనం రాజయ్య, రంగు శంకర్, మోత్కూరి రాజేందర్, కన్నం శ్రీకాంత్, రాజు, సదా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్‌లో పారిశుద్ధ్య చర్యలు

### పారిశుద్ధ్య పనులు చేపట్టిన కార్పొరేటర్ నిర్మలాదేవి

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 25 (డీడీ9 వార్త):**



రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు, నగర మేయర్ మహంకాళి స్వామి సహకారంతో 48వ డివిజన్‌లో కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను నిర్వహించి పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కలను తొలగించారు. వర్షాకాలంలో మురుగు, మురుగునీరు నిలిచిపోకుండా జేసీబీ సహాయంతో కాలువలు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలాదేవి తిరుపతి మాట్లాడుతూ.. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. వర్షాకాలంలో పారిశుద్ధ్య లోపాలతో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తున్నామని పేర్కొన్నారు. డివిజన్‌లో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట పారిశుద్ధ్య పనులు చేపడతామని తెలిపారు.

## మేడారం గ్రామపంచాయతీ పరిధిలో ఘన వన మహోత్సవం కార్యక్రమం

- **రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మేరకు,మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి సూచనల మేరకు**

**తాడ్వాయి డిడి9 వార్త**



మేడారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఖాళీగా ఉన్న ప్రదేశాలలో తెలంగాణ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న తెలంగాణ వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా మొక్కలు నాటుతున్న మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలకుంట వనిత-క్రిష్ణ,పంచాయతీ కార్యదర్శి శరత్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 45 మందికి ఉచిత కేటరాక్ట్ శస్త్రచికిత్స

### పేదల కంటి ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం: శంకర విజన్ సెంటర్

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 25 (డీడీ9 వార్త):**

ఆర్థికంగా వెనుకబడిన పేద, నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శ్రీ పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ సహకారంతో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కేటరాక్ట్ శస్త్రచికిత్సల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శంకర విజన్ సెంటర్, బసంత్‌నగర్ నుంచి 45 మంది కేటరాక్ట్ బాధితులను హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్‌కు శస్త్రచికిత్స కోసం తరలించారు. ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి, ఐఏఎస్ వారితో స్వయంగా మాట్లాడి ధైర్యం కల్పించారు. శంకర ఐ హాస్పిటల్‌లో నాణ్యమైన వైద్య సేవలు, శస్త్రచికిత్స పొందిన అనంతరం పూర్తి ఆరోగ్యంతో సురక్షితంగా తిరిగి రావాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి శస్త్రచికిత్స చేయించుకోలేని పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు శంకర విజన్ సెంటర్ ఇన్‌చార్జ్ పరికిపండ్ల రామ్ తెలిపారు. పేదల కంటి ఆరోగ్య పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.





## నల్లగుంట లో కాంగ్రెస్ నూతన గ్రామకమిటీ ఎన్నిక



### అధ్యక్షుడిగా సాద రమేష్ ఎన్నిక....

**వెంకటాపూర్ (రామప్ప ), ఆగస్టు 25, డీ డీ 9 వార్త :**

మండలంలోని నల్లగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామకమిటి ని మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామకమిటి నూతన అధ్యక్షుడిగా సాద రమేష్ ఎన్నికయ్యారు. కాగా, ఉపాధ్యక్షుడిగా నారామల్ల కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఇనుముల రాజు లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ కమిటి నూతన అధ్యక్షుడు సాద రమేష్ మాట్లాడారు నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి,ప్రజా సమస్యల పరిష్కారం కొరకు శ్రమిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బండి శ్రీను,మండల నాయకులు,గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్,ఉప సర్పంచ్ మోరే లింగస్వామి,గ్రామ పెద్దలు మందల ప్రభు రెడ్డి,మునిగంటి తిరుపతి రెడ్డి,కాంతాల నరసింహా రెడ్డి,పిన్రెడ్డి రాజి రెడ్డి,మెరుగు మల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు చేపట్టాలి: బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య
- 48 గంటల బీజేపీ లడాయికి పెద్దపల్లి జిల్లా తరపున సంపూర్ణ మద్దతు

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 25 (డీడీ9 వార్త):**

తెలంగాణలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వేలాది మంది విద్యార్థుల ఉన్నత విద్య ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ఉందని బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాలేజీలకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థుల చదువులు, పరీక్షలు, సర్టిఫికెట్లు, తదుపరి విద్యావకాశాలపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా ఉన్నత విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని సోమారపు లావణ్య డిమాండ్ చేశారు. కాలేజీలకు బకాయిలను పారదర్శకంగా చెల్లించడం తోపాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు



సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలన్నారు. రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. విద్య ప్రతి విద్యార్థి హక్కు అని, విద్యార్థుల భవిష్యత్తు రాజకీయాలకు అతీతమని సోమారపు లావణ్య అన్నారు. విద్యార్థుల పక్షాన బీజేపీ నిలబడుతుందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల కోసం ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు. 'ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ఆలస్యం వద్దు.. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కావాలి' అనేది బీజేపీ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం బీజేపీ నిర్వహిస్తున్న 48 గంటల బీజేపీ లడాయి కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్గెల్ శ్రవణ్, కుమారస్వామి, రజిత, హనుమతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటిన అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు

**ఆగస్టు 25 డిడి 9 వార్త దుమ్ముగూడెం**



దుమ్ముగూడెం మండలం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హరితహారం లో భాగంగా మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భావిత రాలకు పచ్చని ప్రకృతిని అందించాలని అన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న టువంటి వైద్య సేవలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ తో పాటు పిహెచ్సి డాక్టర్ పావని రెడ్డి అన్న సత్యాలు సూర్యచంద్రరావు మరియు ఏఎన్ఎంలు నర్సులు తదిరదులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్లో ఏ.ఎస్.పి ఆకస్మిక తనిఖీ..

- సిబ్బందికి కీలక ఆదేశాలు..
- సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక నిఘా..

**ఆగస్టు25 డిడి9 వార్త వెంకటాపురం.**

ఏటూరునాగారం ASP శ్రీ మనన్ భట్, IPS మంగళవారం వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, క్రైమ్ ఫైల్స్, ఆయుధాలు, పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు





కీలక సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, సైబర్ నేరాల నియంత్రణతో పాటు మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ASP ఆదేశించారు. CCTNS, IRAD, CEIR పోర్టల్స్ పనితీరును సమీక్షించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు కేసుల దర్యాప్తులో వేగం, పారదర్శకత, బాధ్యతాయుత పనితీరుకు ప్రాధాన్యత ఇవ్వాలని ASP స్పష్టం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ASP మనన్ భట్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూగురు వెంకటాపురం CI ముత్యం రమేష్, SIలు తిరుపతి రావు, తిరుపతి రెడ్డి, సాయి కృష్ణతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఏల్తూరి సరిత

### నియమించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఏల్తూరి సరిత




BHARATIYA JANATA PARTY
PEDDAPALLI DISTRICT

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 25 (డీడీ9 వార్త):**

భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా గోదావరిఖనికి చెందిన ఏల్తూరి సరిత రాజయ్య నియమితులయ్యారు. బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వడ్డెపల్లి భారతి ఆమెను ఈ బాధ్యతకు నియమించారు.ఈ సందర్భంగా ఏల్తూరి సరిత రాజయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వడ్డెపల్లి భారతి, పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మహిళా మోర్చాను బలోపేతం చేసేందుకు, పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆమె తెలిపారు.

# ఊట్లపల్లి పంచాయితీ,తిమ్మాపురంలో ఘనంగా వన మహోత్సవం





- పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ....

**అశ్వారావుపేట:ఆగస్టు25(డిడి 9 వార్త)**

అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం–అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మొక్క నాటడం మాత్రమే కాదు.. సంరక్షణ కూడా ముఖ్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్ తరాలకు కూడా స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెరిగేలా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, తమ ఇళ్ల పరిసరాల్లో, పాఠశాలల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన తర్వాత వాటికి క్రమం తప్పకుండా నీరు అందించడం, పశువుల నుంచి రక్షించడం, పెరిగే వరకు సంరక్షించడం ద్వారా వన మహోత్సవం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

అటవీ సంపదకు, ప్రకృతి వనరులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ ప్రాంతంలో పచ్చదనాన్ని మరింత పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అడవులను కాపాడుకోవడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలను కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను ఒక బాధ్యతగా భావించి సంరక్షిస్తేనే కార్యక్రమానికి నిజమైన ఫలితం లభిస్తుందని అన్నారు.

### ఘనంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపురం గ్రామంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి పలువురు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యం లక్ష్మీ కుమారి, ఉప సర్పంచ్ సాదు జోషి, మండల అధ్యక్షుడు చెన్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోవాసి దుర్గారావు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, కోలా.లక్ష్మీనారాయణ, తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు, దివాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సభ్యులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వన మహోత్సవ కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు.

### పచ్చని తిమ్మాపురమే లక్ష్యం

తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం సందర్భంగా గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి కుటుంబం తమ వంతుగా కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవం ద్వారా మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై సామాజిక బాధ్యతను పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

### ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలి

మొక్కలు మనిషి జీవితానికి ఎంతో అవసరమని, పర్యావరణ సమతుల్యతకు చెట్లు కీలకమని పేర్కొంటూ "మొక్క నాటుదాం – పర్యావరణాన్ని కాపాడుదాం, మొక్కను సంరక్షిద్దాం – భవిష్యత్ తరాలకు భరోసా కల్పిద్దాం" అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తిమ్మాపురంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహభరితంగా సాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాఆచార్యులు..k విజయ్ కుమార్.



**ఆగస్టు25 డిడి9 వార్త వెంకటాపురం.**

మానవ మనుగడ సురక్షితంగా ముందుకు సాగాలంటే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కె. విజయకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ అడవులను ఇష్టానుసారంగా నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, ఫలితంగా అనావృష్టి, అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బైకాని రాజు, కురుమిళ్ల శ్యామ్, మాడ చక్రపాణి, జల్లెల సమ్మయ్య, పొన్నాడ వెంకట రామకృష్ణ, తోలెం నరేష్, తిరునగరి హరికృష్ణ, మెడిశెట్టి సంధ్య, నరిగే సోమనాథ్‌తో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్ణశాల పంచాయతీలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహణ

### హాజరైన ఫారెస్ట్ అధికారులు పంచాయతీ సర్పంచ్

**ఆగస్టు 25 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయతీలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పర్ణశాల సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు సెక్రటరీ పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం భావితరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణంలో అందించడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు




## జనగామ జిల్లాలో ఘనంగా వన మహోత్సవం

**జనగామ ఆగస్టు 25(డిడి 9వార్త )బ్యూరో**

జనగామ జిల్లాలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్ గారు మున్సిపల్ కమిషనర్ గారు హాజరై కార్యక్రమాన్ని హాజరైనారు ఈ సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం..

### వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహణ..




**ఆగస్టు25 డిడి9 వార్త వెంకటాపురం.**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు గారి ఆదేశాల మేరకు వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు, సబ్ సెంటర్లలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు, సబ్ సెంటర్ల ఆవరణల్లో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిబ్బంది, ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వైస్ సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పచ్చదనమే లక్ష్యం.. మొక్కలే భవిష్యత్తుకు రక్షణ..!

### 5వ వార్డులో ఘనంగా మొక్కలు నాటిన వార్డు సభ్యులు..




**ఆగస్టు25 డిడి9 వార్త వెంకటాపురం.**

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ 5వ వార్డు పరిధిలో వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో విస్తృతంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్త రమేష్, కలకోట రమాదేవి, ముత్తినేని అనూష, కార్యదర్శి ప్రవీణ్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలోని సామర్థ్యాన్ని చాటే ఆటల పోటీలు



**చర్ల, ఆగస్టు 25 (డిడి 9 వార్త )**

పాఠశాల విద్యా శాఖ మరియు సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో చర్ల మండలంలోని సత్యనారాయణపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం వివిధ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులలో కూడా విభిన్నమైన సామర్థ్యాలు ఉంటాయని, వారిలో కూడా పతకాలు తీసుకువచ్చే సత్తా ఉన్న విద్యార్థులు ఉంటారన్న ఉద్దేశంతో, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఆటల పోటీల్లో పాల్గొన్న అనేకమంది చిన్నారులు వారి యొక్క ప్రతిభను చూపించి పతకాలు గెలుచుకున్నారని, వారిలో కూడా అద్భుతమైన సామర్థ్యాలు ఉన్నాయని కొనియాడారు. తదనంతరం ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ సత్యనారాయణపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.రాజేశ్వరి, కె.దారయ్య, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు సతీష్, స్వప్న, చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయపల్లిలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

**జనగామ ఆగష్టు 25(డిడి 9 వార్త )బ్యూరో**



కన్నాయపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ లోనే అంజమ్మ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. రేషన్ కార్డు ఉపయోగాలను వివరిస్తూ.. సన్నబియ్యం పొందుతున్న లబ్ధిదారులు వాటిని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా యువజన నాయకుడు లోనే శ్రవణ్‌కుమార్, ఉపసర్పంచ్ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి హరీష్‌కుమార్, జీపీఓ కళ్యాణి, రేషన్ డీలర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి పాడే కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

- **విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి: బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి**
- **బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం**



**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 25 (డీడీ9 వార్త):**

తెలంగాణ ఉద్యమంలో నిప్పురవ్వల్లా పోరాడి, రాష్ట్ర సాధన కోసం తమ భవిష్యత్తును సైతం పణంగా పెట్టిన విద్యార్థులు నేడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు.

విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో అనేక మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చదువులు కొనసాగించడంలో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని సంధ్యారాణి అన్నారు. రాష్ట్రం కోసం ఉద్యమించి, ఎన్నో త్యాగాలు చేసిన విద్యార్థులు నేడు తమ హక్కుల కోసం ప్రభుత్వాన్ని వేడుకోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదని సంధ్యారాణి హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయడం వల్ల విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సంధ్యారాణి స్పష్టం చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సంధ్యారాణి ఆరోపించారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రచారాలకు పరిమితం కాకుండా పాలనపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల బకాయిల విషయంలో ఇకనైనా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల బకాయిలు విడుదల చేయని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. తెలంగాణ ఉద్యమంలో నిప్పురవ్వల్లా పోరాడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిందే. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పాడే కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని కందుల సంధ్యారాణి హెచ్చరించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని ఆమె స్పష్టం చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం...

- **అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు**
- **మాదాసు సుమన్ ను ఆదర్శం గా తీసుకోవాలి**
- **టి టి యు ములుగు జిల్లా అధ్యక్షులు**
- **మహమ్మద్ సర్వర్ అహ్మద్.**

**ములుగు, ఆగస్టు 25, డీ డీ 9 వార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలోని నర్సింగాపూర్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ మాదాసు సుమన్ సేవలు అందిస్తున్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడం మాత్రమే ఉపాధ్యాయుడి బాధ్యత కాదని, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే నిజమైన ఉపాధ్యాయ ధర్మమని నమ్ముతూ అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మాదాసు సుమన్ అన్నారు. 2012 డిసెంబర్ 29న ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన మాదాసు సుమన్ తన ఉద్యోగ ప్రస్థానాన్ని వెంకటాపూర్ మండలంలోని ఎంపీపీఎస్ రామనాయక్‌తండా పాఠశాల నుంచి ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే తపనతో పనిచేస్తూ, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానవీయ విలువలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. తన ఉపాధ్యాయ ప్రస్థానంలో ఎంపీపీఎస్ ముల్లకట్ట, ఎటూరునాగారం ప్రాంతాల్లో కూడా విధులు నిర్వహించిన భిన్నమైన విద్యా, సామాజిక నేపథ్యాల నుంచి వచ్చిన విద్యార్థులతో పనిచేస్తూ ఎన్నో అనుభవాలను సంపాదించారన్నారు .ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయి భిన్నంగా ఉంటుందని గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచిందన్నారు.

### నర్సింగాపూర్ పాఠశాలే మరో అధ్యాయం



జూలై 2018లో వెంకటాపూర్ (రామప్ప )మండలంలోని ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ పాఠశాలలో బదిలీపై చేరిన సుమన్. అప్పటి నుంచి విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ చూపించడం, పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించడం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యం ఇస్తున్నన్నారు. విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని విషయాలను కంఠస్థం చేయడం కాకుండా, వాటిని అర్థం చేసుకుని జీవితంలో అన్వయించుకునేలా చేయడమే తన బోధనా విధానమని సుమన్ భావిస్తారన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన ప్రోత్సాహం అందించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

### విద్యార్థుల విజయమే నిజమైన గుర్తింపు

ఉపాధ్యాయుడిగా తనకు లభించే గొప్ప గుర్తింపు అవార్డులు, ప్రశంసలు కాదని.. తన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడమేనని సుమన్ భావిస్తారు. ఒకప్పుడు తన తరగతి గదిలో కూర్చున్న విద్యార్థి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా మారితే



అదే తనకు గొప్ప సంతృప్తి అని చెబుతారు. పాఠశాల విద్యార్థులలో చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, సహకార భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కూడా ఆయన ప్రాధాన్యం ఇస్తున్నారు. తల్లిదండ్రులు, గ్రామస్థులు, పాఠశాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు.

### ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచే దిశగా..

ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే గొప్ప వేదికలని సుమన్ విశ్వసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని మరింత పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. "విద్యార్థిలో మార్పు తీసుకురావడం కంటే గొప్ప ఉపాధ్యాయ విజయం మరొకటి లేదు" అనే ఆలోచనతో తన విధులను కొనసాగిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను ఓపికగా విని, వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా ఒక మార్గదర్శిగా కూడా నిలుస్తున్నారన్నారు.

### సేవే సంతృప్తి.. విద్యార్థులే ప్రేరణ..

దాదాపు దశాబ్దానికి పైగా సాగుతున్న ఉపాధ్యాయ ప్రస్థానంలో అనేక పాఠశాలల్లో విధులు నిర్వహించిన మాదాసు సుమన్‌కు ప్రతి పాఠశాల ఒక కొత్త అనుభవాన్ని, ప్రతి విద్యార్థి ఒక కొత్త బాధ్యతను అందించిందన్నారు. విద్యార్థుల ముఖాల్లో కనిపించే ఆనందం, వారు సాధించే చిన్నచిన్న విజయాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తాయని ఆయన చెబుతున్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచుతూ, పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఒక ఉపాధ్యాయుడి చేతిలో పాఠ్యపుస్తకం మాత్రమే కాదు.. ఒక తరం భవిష్యత్తు ఉంటుంది. ఆ బాధ్యతను గుర్తించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ధ్యేయంగా మాదాసు సుమన్ తన ఉపాధ్యాయలో కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపిక చేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ అహ్మద్ కోరారు.

## కాంగ్రెస్ నాయకులు ఎదురుదాడి చేయడం విడ్డూరం..

- **ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్న ఆస్తులు,ప్రస్తుతం ఉన్న ఆస్తుల వివరాలను ప్రజలకు తెలియజేయాలి.**
- **బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ.**

**మణుగూరు.ఆగస్టు 25(డి డి 9వార్త)**




పినపాక నియోజకవర్గ ప్రజలకు తన ఆస్తులు పంచుతానని ప్రకటించిన రేగా కాంతారావు సవాల్‌పై కాంగ్రెస్ నాయకులు ఎదురుదాడి చేయడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు గద్దల రామకృష్ణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై ఆరోపణలు చేయడం కాదు.. ముందుగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల ఆస్తుల వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు సంబంధించిన ఆస్తులు, ఆదాయ వివరాలు, ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాలను ప్రజలకు తెలియజేసి, ఆ తర్వాత ప్రతిపక్ష నాయకులపై మాట్లాడాలని సూచించారు. రేగా కాంతారావు హయాంలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు.. అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు ఏ ఒక్క ఆరోపణను నిరూపించలేకపోయారని అన్నారు. ఆధారాలు ఉంటే బయటపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ప్రజల సమస్యలు, ఉద్యోగాలు, రహదారులు, సాగునీరు, అభివృద్ధి పనులపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్నారు. వ్యక్తిగత విమర్శలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టించలేరని స్పష్టం చేశారు. "ఆస్తులు పంచుతానని సవాల్ చేసిన అంశానికి సమాధానం చెప్పకుండా.. రేగా కాంతారావుపై ఆరోపణలు చేయడం ఎందుకు? దమ్ముంటే ఆస్తుల వివరాలు ప్రజల ముందు పెట్టండి.. ఆరోపణలు నిజమైతే ఆధారాలతో నిరూపించండి" అని గద్దల రామకృష్ణ సవాల్ విసిరారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపు

- వనమహోత్సవం - 2026 కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు.

**మణుగూరు.ఆగస్టు 25 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం, జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రీన్ తెలంగాణ లక్ష్యంగా ఏర్పాటుచేసిన వనమహోత్సవం – 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలు నాటాలని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముందు తరాల వారికి పరిశుభ్రమైన వాతావరణాన్ని,స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ఆకుపచ్చ తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి శ్రీమతి స్వర్ణ జ్యోతి, ఎంపిడిఓ శ్రీకాంత్,ఎంపీఓ వెంకటేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్ కుమార్, ఏపిఓ ఉదయశ్రీ, మరియు వార్డు సభ్యులు కోలపిన్ని మానస,మంగతాయారు, విద్యార్థులు,అధ్యాపక సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ గణేష్ రెడ్డి, ఎస్కే ఇస్మాయిల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావు ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నేతలు

**మణుగూరు.ఆగస్టు 25(డి డి 9వార్త)**

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎమ్మెల్యే, మంత్రులు, ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను మణుగూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీపై, ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు దూరంగా సుమారు 25 రోజుల పాటు ఉండి ఇప్పుడు రాజకీయ విమర్శలు చేయడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాల వల్లే రేగా కాంతారావు రెండుసార్లు రాజకీయంగా ఎదిగారని పేర్కొన్నారు. ఒక మహిళకు సంబంధించిన కేసులో సాక్ష్యాధారాలు లభించకపోవడంతో కేసు కొట్టివేయబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, క్వాష్ పిటిషన్ కొట్టివేయబడినంత మాత్రాన తాను నిజాయితీపరుడినని చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. అధికారులను అడ్డుపెట్టుకుని రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గతంలో చేసిన వ్యాఖ్యలను వారు తప్పుబట్టారు. ఒక మహిళను అవమానించే విధంగా వ్యాఖ్యలు



చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే రేగా కాంతారావు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. దళిత బంధు, లక్ష రూపాయల రుణాలను ఇప్పించి కమీషన్ల కోసం ప్రజలను వేధించలేదా అని ప్రశ్నించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలపై రాజకీయ ర్యాలీలు నిర్వహించాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. సమస్యలుంటే హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమాలు నిర్వహించకుండా మణుగూరులో ఎందుకు ర్యాలీలు చేస్తున్నారని నిలదీశారు. మణుగూరులో భూములకు సంబంధించిన అంశాలపై కూడా కాంగ్రెస్ నాయకులు పలు ప్రశ్నలు సంధించారు. ట్రస్టులు, దేవాలయాలను అడ్డుపెట్టుకుని భూముల ఆక్రమణలకు పాల్పడింది ఎవరో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఆక్రమిత భూములకు రైతుబంధు ప్రయోజనాలు కూడా పొందుతున్నారనే ఆరోపణలపై సమాధానం చెప్పాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్లీ పాయం వెంకటేశ్వర్లు విజయం సాధించడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. తమ పార్టీపై నిరాధార ఆరోపణలు చేసి పార్టీ నేతల వద్ద పేరు తెచ్చుకోవాలని ప్రయత్నించడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు సంతకం చేయని వ్యక్తికి తెలంగాణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని విమర్శించారు.రేగా కాంతారావు అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఎమ్మెల్యే, మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, శివ సైదులు, బనోత్ లక్ష్మణ్, రామ్ రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, సర్పంచులు కలబోయిన మాధవరావు, పూణేం రమేష్, పాల్వంచ రాములు, ఎనిక శ్వేత, ఉపసర్పంచ్లు గాండ్ల సురేష్, గోరంట్ల కనకయ్య, వార్డు సభ్యులు కొలపిన్ని మానస, కృష్ణవేణి, జిల్లా ముఖ్య నాయకులు ఆవుల సర్వేశ్వరరావు, కూచిపూడి బాబు, గణేష్ రెడ్డి, మహిళా నాయకులు వరలక్ష్మి, మధు బాబు, కటుకూరి శ్రీను, గుమాస్తాల సంఘం నాయకులు తాతా ప్రసాద్ ,శ్రీను, 12 టైర్ యూనియన్ నాయకులు సురేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు మధు బాబు, కటుకూరి శ్రీను, బత్తుల శ్రీను, వాసంశెట్టి వెంకట్రావు, మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ కమిటీ హామీలను అమలు చేయాలి

### ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష

**భద్రాచలం , ఆగస్టు 25 (డిడి9 వార్త)**

ఈడీ కమిటీ అంగీకరించిన అంశాలను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ డబ్ల్యూఎఫ్ –సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపోలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజె రమేష్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, బ్రెడ్ విన్నర్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పే స్కేల్ ఏరియర్స్ , పదవీ విరమణ ఉద్యోగుల బకాయిలను వెంటనే



చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేయరాదని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని రమేష్ స్పష్టం చేశారు. దీక్షలో కె. యాకయ్య, కె. ప్రతాప్ , బి. బాలకృష్ణ, టి.డి. చారి, టి. ముత్తయ్య, జి. రామరాజు, ఎస్ .కె. వలి, సీహెచ్ . జీవన్ , యు.సీహెచ్ . బాబు, ఎస్ .కె. మలుంబీ, కె.ఎస్ . కుమారి, ఎస్ . లక్ష్మి, డి. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల దీక్షకు టీఎంయూ సంఘీభావం**

ఎస్ డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు టీఎంయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఆర్టీసీ డిపో నాయకులు ఆర్ఆర్కె ప్రసాద్ , యుగంధర్ , డిపో అధ్యక్షులు కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఎస్ డబ్ల్యూఎఫ్ చేపడుతున్న పోరాటానికి టీఎంయూ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో కె.కె. ప్రసాద్ , డి.ఎన్ . రావు, అంజయ్య, సీఐటీయూ నాయకులు నకిరేకంటి నాగరాజు, చంద్ర, లీల, వెంకటలక్ష్మి, శ్యామల, ఎస్ ఎఫ్ ఐ నాయకులు కొప్పుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా

- విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి

**బోనకల్,ఆగస్టు 25,(డీడీ9 వార్త):**

టీఎన్జీఓ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల ఇరిగేషన్ సబ్ డివిజన్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఉద్యోగులు హాజరయ్యారు.27వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భాగస్వామ్యం వహించి ధర్నాలో ఉద్యోగులందరూ అత్యధిక సంఖ్యలో హాజరయ్యేలా చొరవ తీసుకోనీ పిఆర్సి, ఆరు డిఎల పెండింగ్ సమస్యలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు, కావున ఉద్యోగులు ముఖ్యంగా మహిళ ఉద్యోగులు,ఉదయం 10.30 గంటల వరకు వరకు ఐ డి ఓ సి ధర్నా చౌక వద్దకు చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు..



27 న జరిగే ధర్నాలో మీ ప్రాతినిధ్యం అత్యంత కీలకం. హక్కుల సాధనకై సాగే ఈ పోరాటంలో మన యూనియన్ ఐక్యతను చాటుదామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బోనకల్ మండల బ్రాంచ్ నాయకులు మదర్,కృష్ణ,నవీన్ కుమార్ తిరుపతిరావు,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ భూమి ఆక్రమణకు యత్నం పలువురిపై కేసు నమోదు

**బోనకల్,ఆగస్టు 25, డీడీ9 వార్త:**

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ భూమి ఆక్రమణకు యత్నించిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మాచినేని రవి తెలిపారు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుద్దురి వసంత భర్త వీరబాబు (లేట్), వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం అను మహిళకు లక్ష్మీపురం గ్రామ పరిధిలోని 2 ఎకరాల భూమి పట్టా కలిగి,అనుభవంలో ఉన్న సాగు భూమిపై ఫిర్యాదు చేసింది.లక్ష్మీపురం గ్రామానికి చెందిన 1) మర్రి పుల్లయ్య, 2) మర్రి పుల్లయ్య భార్య, 3) మర్రి బిక్షం, 4) మర్రి బిక్షం భార్య, 5) మర్రి ఆశీర్వాదం, 6) మర్రి కిరణ్ మరియు వారి కుటుంబ సభ్యులు మరికొందరు, ఫిర్యాదుదారురాలి భూమిలో అక్రమంగా ప్రవేశించి, ట్రాక్టర్‌తో దున్ని,నష్టం కలిగించటమే కాకుండా, భూమిలోకి ఎవరైనా వస్తే అంతు చూస్తామని బెదిరించినట్లు ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

# ద్వారకా తిరుమలకు భక్తుల కోసం రెండు ప్రత్యేక బస్సులు

### భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ జంగయ్య

**భద్రాచలం , ఆగస్టు 25 (డిడి9 వార్త)**



ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునే భక్తుల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ డిపో నుంచి రెండు బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. మొదటి బస్సు ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు ద్వారకా తిరుమలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 12 గంటలకు ద్వారకా తిరుమల నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు భద్రాచలం చేరుకుంటుంది. రెండో బస్సు ఉదయం 6.45 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి 11.45 గంటలకు ద్వారకా తిరుమలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 1.30 గంటలకు బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు భద్రాచలం చేరుకుంటుంది. ఈ బస్సులు పాల్వంచ, జగన్నాధపురం, దమ్మపేట, చింతలపూడి మీదుగా ద్వారకా తిరుమలకు రాకపోకలు సాగిస్తాయని జంగయ్య తెలిపారు. పెద్దలకు రూ.170, పిల్లలకు రూ.90 వరకు ఛార్జీలు ఉంటాయని పేర్కొన్నారు. ద్వారకా తిరుమల వెళ్లే భక్తులు ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ జంగయ్య కోరారు.

# నషా ముక్త్ ఛాంపియన్ షిప్ క్రికెట్ పోటీలు ప్రారంభం





**జనగామ ఆగష్టు 25(డిడి 9వార్త)బ్యూరో**

జనగామ యువత, విద్యార్థులను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి, క్రీడల వైపు మళ్లించేందుకు సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నషా ముక్త్ ఛాంపియన్‌షిప్–2026" క్రికెట్ పోటీలు జనగామలో ప్రారంభమయ్యాయి. ప్రెస్టన్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న రెండు రోజుల పోటీలను మున్సిపల్ వైస్‌చైర్మన్ బుష పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ రామగళ్ల విజయ్, 18వ వార్డు కౌన్సిలర్ గొపగొని సుగుణాకర్ గౌడ్, ప్రెస్టన్ పాఠశాల కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గంజాయి, మద్యం, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువతలో అవగాహన కల్పించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడంతో పాటు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నట్లు తెలిపారు. వైస్‌చైర్మన్ బుష పర్వతాలు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల వైపు మళ్లించేందుకు సోషల్ వాయిస్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. "క్రీడలతో స్నేహం–మత్తు పదార్థాలకు దూరం" అనే సందేశంతో నిర్వహిస్తున్న పోటీల్లో యువత, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొంటున్నారు

# రామయ్యకు పవిత్రారోపణం

### ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం



**భద్రాచలం, ఆగస్టు 25 ( డిడి9 వార్త )**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి అష్టోత్తర శత కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి వేద పండితులు వేద విన్నపాలు సమర్పించగా, ఉత్సవమూర్తులకు అష్టోత్తర శత కలశాభిషేకాన్ని అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించి పవిత్రాలను ప్రధాన ఆలయం నుంచి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్రాలను మూలవిరాట్టుకు ధరింపజేశారు. పవిత్రాలను ఆండాళ్ అమ్మవారు, ఆంజనేయస్వామి, భక్త రామదాసు, గోదాదేవి ఆలయాల్లోని ఉత్సవమూర్తులకు, ధ్వజస్తంభానికి పవిత్రాలను సమర్పించారు. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలో నిత్య కల్యాణాలు, ప్రత్యేక పూజలు, వేద పారాయణం నిర్వహించనున్నారు. కాగా బుధ, గురువారాల్లో నిత్యహోమాలు నిర్వహించి వేద పారాయణం చేయనుండగా 28న పూర్ణాతి, పవిత్రాల ఉద్వాసన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ప్రధాన అర్చకులు అమరవాది విజయరాఘవన్, వైదిక, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవుపై వెళ్లిన భద్రాచలం ఎక్సైజు సీఐ ?

### ఖైదీ పారిపోయిన సంఘటనపై ఉన్నతాధికారుల విచారణ?

### భద్రాచలంకు నూతన ఎక్సైజు సీఐ నియామకం ?

**భద్రాచలం , ఆగస్టు 25 ( డిడి9 వార్త)**

భద్రాచలంలోని ఎక్సైజు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తించే ఎక్సైజు సీఐ రహీ మున్నీసాబేగం సెలవుపై వెళ్లినట్లు వినికిడి. ఈ నెల మొదటి వారంలో గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న ఖైదీ పరారీ అయిన ఘటనలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో తప్పు మీద తప్పు చేసి ఏకంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇచ్చిన పంచనామ రికార్డునే మార్చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. గంజాయితో పట్టుబడిన కేసులో ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించాలని టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులకు పంచనామ రికార్డుతో పాటు ఇద్దరు నిందితులను అప్పగించారు. ఒక వ్యక్తి పరారీ అవడంతో ఆ పంచనామ రికార్డును తారుమారు చేసి ఒక్కరిని మాత్రమే పట్టుకున్నట్లు మరో పంచనామ రిపోర్టును తయారు చేసి ఒక వ్యక్తిని మాత్రమే రిమాండ్ చేశారు. సాధారణంగా స్టేషన్ నుంచి ఖైదీ పరారీ అయితే ఎక్సైజు సీఐ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి ఉండగా ఎఫ్ఐఆర్‌ను సైతం మార్చేసి ఖైదీ పారిపోయిన విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్త పడటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై అంతర్గత విచారణ జరిపిన జిల్లా ఎక్సైజు అధికారులు ఇప్పటికే నివేదికను ఎక్సైజు కమీషనరేట్‌కు పంపినట్లు తెలుస్తోంది. కాగా ఉన్నతాధికారులు భద్రాచలం ఎక్సైజు సీఐగా మరో వ్యక్తిని ఇప్పటికే పంపినట్లు తెలుస్తోంది.

## పాలకుర్తిలో SIR ఫేజ్–2 శిక్షణ



**జనగామ ఆగష్టు 25(డిడి 9వార్త)బ్యూరో**

పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన SIR ఫేజ్–2 శిక్షణ తరగతుల్లో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. BLA–2లు, ఇన్‌చార్జ్‌లకు SIR ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని 298 బూత్‌ల పరిధిలో 12,779 నో మ్యాపింగ్, 57,175 అనామలీస్ కేసులు ఉన్నందున క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు హక్కులను పరిరక్షించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో SIR ఇన్‌చార్జ్ శంకర్‌నాయక్, వరంగల్ పార్లమెంట్ SIR కోఆర్డినేటర్ నజీర్, డీసీసీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షురాలు డా. ఉమామురళీనాయక్, అసెంబ్లీ SIR కోఆర్డినేటర్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీల సంక్షేమ కమిటీ సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ సొనల మండలం : డిడి9 (వార్త న్యూస్ ) తెలంగాణ**

రాష్ట్ర శాసనసభ ఎస్టీల సంక్షేమ కమిటీ సమావేశం హైదరాబాద్ అసెంబ్లీ హాలులో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఉపాధి, గృహ వసతి, మౌలిక వసతులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించడం సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా సాగింది. సమావేశంలో గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించడంతో పాటు, అర్హులైన ఎస్టీ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా అనే అంశంపై చర్చించారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. అలాగే గిరిజన గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్యా సంస్థలు, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. బోథ్ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల సమస్యలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు.

## దివ్యాంగ చిన్నారుల ప్రతిభకు అధికారుల ప్రశంసలు

**కామారెడ్డి, ఆగస్టు 25** బిక్కనూరు మండలంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రం (NHC) మానసిక విభాగం (MR) చిన్నారులు నైపుణ్య శిక్షణలో భాగంగా వివిధ ఆకర్షణీయ డిజైన్లలో 250 రాఖీలను తయారు చేశారు. వీటి విక్రయానికి జిల్లా కలెక్టరేట్ (IDOC)లో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, అదనపు డీఆర్డీఓ కె.పి. విజయలక్ష్మి తదితర అధికారులు స్టాల్‌ను సందర్శించి రాఖీలు కొనుగోలు చేసి చిన్నారులను అభినందించారు. NHC చిన్నారులు అధికారులకు స్వయంగా తయారు చేసిన రాఖీలు కట్టి కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- నీ తాటాకు చప్పళ్లకు బెదిరేది లేదు.. మహిళను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి లేదు

**గుండాల ఆగస్టు 25, డిడి9 వార్త:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పినపాక నియోజకవర్గ నాయకుడు పాయం వెంకటేశ్వర్లు గురించి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. తమ నాయకులపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె. ఖదీర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వ్యక్తిగత వ్యవహారాలను పార్టీకి, ప్రభుత్వానికి ఆపాదించడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేలా వ్యాఖ్యలు చేస్తే తగిన రీతిలో రాజకీయంగా సమాధానం చెబుతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తోందని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రిపై నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. ఇటీవల నమోదైన కేసు విషయంలో సంబంధిత అధికారులు నిష్పాక్షికంగా, చట్ట ప్రకారం సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ మహిళా నాయకులు కోరారు. ఫిర్యాదుదారుపై ఎలాంటి బెదిరింపులు, ఒత్తిళ్లు లేదా ప్రతీకార చర్యలు చోటుచేసుకోకుండా అవసరమైన రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. పాయం వెంకటేశ్వర్లు ప్రజల్లో నిరంతరం ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న నాయకుడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ప్రజల్లో విద్వేషాలు పెంచే విధంగా కాకుండా, ప్రజల మధ్య ఐక్యత, ఆప్యాయతలు పెంపొందించేలా రాజకీయ నాయకులు వ్యవహరించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని చూసి తీర్పు ఇస్తారని అన్నారు. గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊకే బుచ్చయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె. ఖదీర్, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊకే బుచ్చయ్య, సాయనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కల్తి కృష్ణవేణి, పడుగోనిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసం సంజీవరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రం పుష్పరాజ్, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, మండల నాయకులు ఎస్.కె. అబ్దుల్ నభి, వాంకుడోత్ బీకజి, ఈసం రాజబాబు, భూక్యా శ్రీను, ఎస్.కె. కాసీం, ఎస్.కె. వాజీద్ పాషా, బోడ వెంకన్న, ఉప సర్పంచ్ వట్టం కృష్ణారావు, గుండాల పంచాయతీ నాయకులు వంకుడోత్ రమేష్, పూనెం సావిత్రి, తిర్రి సుగుణ, ఎస్.కె. ఇస్రార్, బొంగు చంద్రశేఖర్, సనప రాంబాబు, నూనావత్ రవి, పాయం గణేష్, సూర్నబాక కిషన్, వజ్జ ప్రభాకర్, ఇస్లావత్ మోహన్, బానోతు నరేందర్, బానోత్ నరేష్, గడ్డం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నశాముక్త భారత్.. మన అందరి బాధ్యత








- యువత డ్రగ్స్‌కు స్వస్తి చెప్పి.. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
- రైతు సంక్షేమమే భారతదేశ సౌభాగ్యానికి పునాది: గవర్నర్ శివప్రతాప్ శుక్లా

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 25 (డీడీ9 వార్త) :**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పాలనా సమీక్ష నిర్వహించడంతో పాటు నశాముక్త్ భారత్ అవగాహన సదస్సు, జాతీయ పసుపు బోర్డు సమ్మేళనం, ఉచిత రక్తదాన శిబిరం వంటి పలు విభిన్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ ఐడీఓసీ హెలిప్యాడ్‌కు చేరుకున్న గవర్నర్‌కు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పి.రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, సీపీ పి.సాయి చైతన్య పూలమొక్కలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అక్కడి నుంచి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకోగా, పోలీసులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్‌కు గవర్నర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన గవర్నర్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమాజంలోని చివరి గడప వరకు చేరాలని ఆదేశించారు. జిల్లాపై ఎల్ నినో ప్రభావం ఉందా అని వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకుంటూ, రైతులు లాభాలు గడించాలంటే పంటల మార్పిడి విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన 'యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి' గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువతలోని శక్తి, ప్రతిభ, కలలే ఈ దేశానికి అతిపెద్ద సంపదని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బలి చేయవద్దని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో లోహంలాంటి కండరాలు, ఉక్కులాంటి నరాలు, వజ్రంలాంటి సంకల్పం ఉన్న యువత నేడు దేశానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష మంది సంతకాలు



చేసిన భారీ యాంటీ డ్రగ్ అవగాహన ఫ్లెక్సీని ఆవిష్కరించి, విద్యార్థులతో 'నశా ముక్త్' ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఈగిల్' చొరవను, పోలీసుల కృషిని అభినందిస్తూ, వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. అటు పిమ్మట జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయంలో పసుపు రైతులతో ముఖాముఖి నిర్వహించి జ్యోతి ప్రజ్వలన అనంతరం సునహరీ మిట్టీ అభియాన్ మరియు మార్కెట్ అనుసంధాన కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తే నేల సారం పెరగడంతో పాటు ఎగుమతుల ద్వారా మంచి గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. పసుపును విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చి ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. నాలుగు దశాబ్దాల పసుపు రైతుల కలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందని ఎంపీ అరవింద్ ఈ సందర్భంగా వివరించారు. పర్యటన ముగింపులో భాగంగా పి హెచ్ ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో అరవింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని గవర్నర్ ప్రారంభించారు. నిరుపేద పసిపిల్లల కుటుంబాలకు ఆర్థిక సహాయం పంపిణీ చేసి, ఆపదలో ఉన్న పేదలకు అండగా నిలుస్తున్న ఫౌండేషన్ సేవలను, 'వసుధైవ కుటుంబకం' స్ఫూర్తితో సాగుతున్న సామాజిక కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ ఉమారాణి, పసుపు బోర్డు చైర్మన్ పి. గంగారెడ్డి, సెక్రటరీ ఎన్. భవానీశ్రీ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 25 (డీడీ9 వార్త) :**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులు సత్వరమే గృహ ప్రవేశాలు చేసేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని, లబ్ధిదారులు పనులను వేగంగా పూర్తి చేసుకునేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఇంకా అర్హుల జాబితాను ఖరారు చేయని మండలాల్లో తహసీల్దార్లు తక్షణమే లాటరీ విధానం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కేటాయింపునకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు వెంటనే కల్పించాలని ఆదేశించారు. ఇళ్లను అప్పగించిన తర్వాత లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయ కుమారి, హౌసింగ్ డీఈలు గంగాధర్, రాజ్యలక్ష్మి , ఏఈ నివర్తి, తహసీల్దార్లు, హౌసింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీలాద్ ఉన్ నభి ర్యాలీకి పటిష్ఠ భద్రత

**- ర్యాలీ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించిన సీపీ పి.సాయి చైతన్**



**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 25 (డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరంలో బుధవారం నిర్వహించనున్న మీలాద్ ఉన్ నభి ర్యాలీ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి ర్యాలీ ప్రారంభమయ్యే ప్రదేశం, కొనసాగే మార్గాలు, ముగింపు ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అనుమతించిన సమయం, నిర్దేశించిన మార్గాల్లోనే ర్యాలీ సాగాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజలకు, అత్యవసర సేవల వాహనాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. రెచ్చగొట్టే నినాదాలు, వివాదాస్పద చర్యలకు తావులేకుండా క్రమశిక్షణతో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. విధుల్లో ఉండే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లించాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్ యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సీఐలు శ్రీనివా సరాజ్, సురేష్ కుమార్, శ్రీనివాస్, రఘుపతి, ఎస్ఐలు, ర్యాలీ కమిటీ ప్రతినిధులు షోయబ్ రజా, అఖిల్ రషీద్ రజ్వి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్





**గుడిహత్నూర్‌లో ఒకేరోజు 10 ఎకరాల్లో మొక్కల నాటకం**

**డిడి9 వార్త గుడిహత్నూర్, :**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గుడిహత్నూర్ మండలంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉద్యాన శాఖ, పట్టుపరిశ్రమ అధికారి జి. సందీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆయిల్ పామ్ మొక్కను నాటారు. మండలంలోని ఇద్దరు రైతులకు చెందిన 10 ఎకరాల విస్తీర్ణంలో ఒకేరోజు ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను అధికారులు వివరించారు.

**90 శాతం వరకు రాయితీ**

ఆయిల్ పామ్ మొక్కలకు 90 శాతం వరకు రాయితీ లభిస్తుందని అధికారులు తెలిపారు. మొక్కలు నాటిన రైతులకు నాలుగేళ్ల పాటు ప్రతి సంవత్సరం ₹4,200 చొప్పున నిర్వహణ రాయితీ అందిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీతో పాటు గుంతలు తీయడం, మొక్కలకు నీటి సౌకర్యం కల్పించడం వంటి పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా అవకాశం ఉంటుందని వివరించారు.ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**అంతర పంటలతో అదనపు ఆదాయం**

అనంతరం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. సందీప్ కుమార్ టమాటా తోటను సందర్శించారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు, ఇతర అనుకూల పంటలను సాగు చేసుకోవడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.

ప్రధాన పంటతో పాటు అంతర పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు ఆర్థికంగా మరింత ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ విస్తరణ అధికారి ఆడెపు శేఖర్, ఆయిల్ పామ్ అధికారులు శ్రీకర్, రవీందర్, రైతులు వినోద్, కొమురం శంభు తదితరులు పాల్గొన్నారు..

# మొక్కలు నాటడమే కాదు.. వాటిని సంరక్షించాలి

- **పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి.**
- **పేటలో వన మహోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



**నారాయణ పేట, ఆగస్టు,25(సమయం న్యూస్)**

పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని సూచించారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గాయత్రి నగర్‌లోని మున్సిపాలిటీ లే అవుట్ ఖాళీ స్థలంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. “పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని బతికించే బాధ్యతను కూడా తీసుకోవాలి” అని అన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న లే అవుట్ ఖాళీ స్థలాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రతి స్థలాన్ని పచ్చదనంతో నింపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు, రోడ్ల వెంట, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర ప్రభుత్వ సంస్థల పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్దేశించిన ప్రదేశాలను గుర్తించి స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మొక్కను ఒక కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. “మొక్క నాటిన తర్వాత దానికి నీరు అందుతున్నదా? రక్షణ కల్పిస్తున్నారా? అది పెరుగుతున్నదా? అనే అంశాలను నిరంతరం పర్యవేక్షించాలి. మొక్కలు నాటిన సంఖ్య కంటే బతికిన మొక్కల సంఖ్యే మన విజయానికి కొలమానం కావాలి” అని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాలో నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, పశువుల నుంచి రక్షణ కల్పించడం, అవసరమైన చోట ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, వారు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను వారికి అప్పగించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పచ్చదనం పెరిగితే వాతావరణ సమతుల్యత మెరుగుపడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వర్షపాతం, భూగర్భ జలాల పరిరక్షణ, జీవ వైవిధ్యం, గాలి నాణ్యత వంటి అంశాలపై చెట్లు ఎంతో ప్రభావం చూపుతాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఇంటి పరిసరాల్లో, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో వీలైనంత ఎక్కువగా మొక్కలు నాటేలా ప్రజలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పట్టణ మహిళా సమాఖ్య సభ్యులు మెప్మా ఆధ్వర్యంలో రైస్ మిల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రైస్ మిల్లు నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ శంకర్‌ను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్ భరత్, డీఆర్డీవో వెంకట్ రాములు, జిల్లా అటవీ శాఖ అధికారి గణేశ్, రేంజ్ అధికారి కమాలుద్దీన్, కౌన్సిలర్లు కల్పన, నాగమ్మ, ప్రభాకర్, రాము, డీటీసీపీవో కిరణ్, పర్యావరణ ఇంజినీర్ భరత్, మున్సిపల్ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరణానంతరం కంటి దానం.. మరొకరి జీవితంలో వెలుగులు నింపే మహోన్నత సేవ

**కామారెడ్డి, ఆగస్టు 25** కంటి దానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తున్న కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా కామారెడ్డిలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన ర్యాలీలో వైద్యులు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ, మరణానంతరం కంటి దానం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందన్నారు. కార్నియా మార్పిడి ద్వారా చూపు కోల్పోయిన కొందరికి దృష్టిని పునరుద్ధరించవచ్చని తెలిపారు. కంటి దానంపై అపోహలను తొలగించుకుని, కుటుంబ సభ్యులతో ముందుగానే చర్చించి దానానికి ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. “కంటి దానం చేయండి—అంధుల జీవితాల్లో వెలుగులు నింపండి”, “చూపును పంచండి—వెలుగును పెంచండి” తదితర నినాదాలతో ర్యాలీలో అవగాహన కల్పించారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు రాజన్న, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచిప్ప అడవుల్లో వైభవంగా వనమహోత్సవం

**మొక్కలు నాటిన అటవీ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు**



**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 25 (డీడీ9 వార్త) :**

పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తరణే ధ్యేయంగా నిజామాబాద్ నార్త్ రేంజ్ పరిధిలోని మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ (కంపార్ట్‌మెంట్ నం. 180, మల్లారం బిట్)లో అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ హరితోత్సవంలో అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, నిజామాబాద్ నార్త్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లతో పాటు అటవీ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మాల్యాపూర్, మల్లారం, గాంధీనగర్, ధర్మారం, చక్రధర్‌నగర్ గ్రామాల సర్పంచ్‌లు హాజరై మొక్కలు నాటారు. మల్లారం జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల, నిజామాబాద్ సెయింట్ జేవియర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని హరిత యజ్ఞంలో భాగస్వాములయ్యారు. భావి భారత పౌరులైన విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించడం, పర్యావరణ సమతుల్యత మరియు అడవుల రక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. వనమహోత్సవాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అటవీ సిబ్బందికి అటవీ శాఖ అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్.. విశేష స్పందన



**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 25 (డీడీ9 వార్త) :**

నిజామాబాద్‌లోని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో పురుషులకు పీఎస్ఏ పరీక్ష, మహిళలకు మ్యామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలతో పాటు వైద్యుల సంప్రదింపులను ఉచితంగా అందించారు. క్యాన్సర్‌కు సంబంధించిన అనుమానాలు, లక్షణాలు ఉన్నవారిని పరీక్షించి వైద్యులు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ వి. రవి చందర్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పటికీ వయస్సు, కుటుంబ చరిత్ర, ఇతర ప్రమాద కారకాలను బట్టి ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని, పురుషులు ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాలను గుర్తించి నిర్ణీత వ్యవధుల్లో పీఎస్ఏ పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల్లో అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని ఆసుపత్రి వైద్యులు పేర్కొన్నారు.

# జీవో 97ను వెంటనే రద్దు చేయాలి




**నిజామాబాద్ జిల్లా, ఆగస్టు 25 (డీడీ9 వార్త) :**

పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర విఘాతం కలిగించే జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ నేతృత్వంలో విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నష్టం చేకూర్చే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని, పాలిటెక్నిక్ కళాశాలలను జీవో 97 పరిధి నుంచి తొలగించి న్యాయం చేయాలని కోరారు. గవర్నర్ పర్యటనను సాకుగా చూపి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులను కళాశాల ప్రాంగణంలోనే నిర్బంధించి, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల పేరుతో, కమిటీల నెపంతో ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసులు, అరెస్టులు, పోలీసు నిర్బంధాలతో విద్యార్థుల హక్కుల పోరాటాన్ని ఆపలేరని, సమస్యను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు కెవిన్, సూరజ్, సాయి హేమంత్, నితిన్, ఉదయ్, ప్రజ్ఞేష్ తదితరులు పాల్గొన్నారు.


The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518